# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | మంగళవారం-12- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 77 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




# టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు

**వేతనాల పెంపు డిమాండ్‌తో సినీ కార్మికుల సమ్మె | రంగంలోకి దిగిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

- చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచన
- 30 శాతం పెంపు చిన్న సినిమాలకు భారమంటున్న నిర్మాతలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలుగు చిత్ర పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు వివాదం తీవ్రరూపం దాల్చింది. షూటింగులు నిలిచిపోవడంతో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుంది. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ విషయంపై దృష్టి సారించి, నిర్మాతల ప్రతినిధులతో చర్చలు జరిపారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 30 శాతం వేతనాల పెంపు డిమాండ్‌తో సమ్మెకు దిగడంతో గత కొన్ని రోజులుగా సినిమా చిత్రీకరణలు పూర్తిగా ఆగిపోయాయి.

మిగతా 2లో







# సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

- గరిడేపల్లి కేసులో సీఎం రేవంత్‌కు ఊరట
- హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో ఎఫ్ఐఆర్ నమోదు నేపథ్యం
- ఆధారాల్లేవని హైకోర్టు ఎఫ్ఐఆర్ రద్దు
- కమలాపూర్ కేసులో హాజరు మినహాయింపు
- హుజూరాబాద్ ఎన్నికల కేసులో తదుపరి విచారణ సెప్టెంబర్ 9కి

2లో



## రామ రాజ్యం అంటే దొంగ ఓట్లతో దొడ్డిదారిన అధికారంలోకి రావడమా?

**రాహుల్ గాంధీ అరెస్టుపై మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు**

ములుగు, తెలంగాణ ముచ్చట్లు:

బీజేపీ ప్రభుత్వ తీరుపై మంత్రి సీతక్క తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు పలువురి అక్రమ అరెస్టులను ఆమె ఖండించారు. "రామ రాజ్యం అంటే దొంగ ఓట్లతో దొడ్డిదారిన అధికారంలోకి రావడమా? జై శ్రీరాం నినాదాలతో ప్రజా తీర్పును మార్చి పదవులు పొందడమా?" అని ఆమె ప్రశ్నించారు.

బీజేపీ నిజంగా రామభక్తులైతే ఎన్నికల కమిషన్ ద్వారా ఓటర్ల జాబితాను బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. "దొంగ ఓట్లు ఎన్ని, అసలు ఓట్లు ఎన్ని అన్నది అప్పుడు తేలిపోతుంది. కానీ బీజేపీ ఆ పని చేయదు" అని ఆమె వ్యాఖ్యానించారు.

మిగతా 2లో

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాలు

- ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదు
- ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారు
- మంత్రి శ్రీధర్ బాబు హాట్ కామెంట్స్



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :

మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని క్లారిటీ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టోలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. ఇవాళ (సోమవారం) మంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండిరగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడిరచారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## రైతు బీమా దరఖాస్తుకు 3 రోజులే అవకాశం

- మూడు రోజుల్లో ముగియనున్న రైతు బీమా దరఖాస్తుల గడువు
- కొత్త పాస్ పుస్తకదారులకు అవకాశం
- జూన్ 5వ తేదీ నాటికి పట్టా పుస్తకం కలిగిన వారికి వెసులుబాటు

రైతుబీమా RYTHU BIMA FARMER'S INSURANCE

2లో

## కొండా సురేఖ ఇంటి ముందు ఉద్రిక్తత

- హన్మకొండలో సురేఖ ఇంటి ముందు మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన
- మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని డిమాండ్
- సురేఖ ఇంట్లోకి చొరబడేందుకు యత్నం

2లో



## హైదరాబాద్‌పై వరుణుడి పంజా

- ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల నరకయాతన
- నగరంలో పలు ప్రాంతాల్లో వర్షం
- పలుచోట్ల రోడ్లపై నిలిచిన వర్షపు నీరు
- ఆఫీసులు ముగించుకుని ఇంటికెళ్లే సమయంలో వరుణ ప్రతాపం
- పలు చోట్ల ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల ఇబ్బందులు



2లో

## హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదు



- హైడ్రా కమిషనర్ రంగనాథ్

2లో

# సాంకేతిక సమస్యలే కారణం

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో సాంకేతిక సమస్యలు
- నేటి నుంచి లబ్ధిదారులకు ఆధార్ ద్వారా చెల్లించేందుకు నిర్ణయం
- నాలుగు దశల్లో బిల్లుల చెల్లింపు




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో బిల్లుల చెల్లింపులో ఎదురవుతున్న ఇబ్బందులపై హౌసింగ్ శాఖ దృష్టి సారించింది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడంలో సమస్యలు వస్తుండటంతో పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్ మినహాయించి 32 జిల్లాల పరిధిలో 3.68 లక్షల ఇందిరమ్మ ఇళ్లను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3.09 లక్షల ఇళ్లకు అనుమతులు ఇచ్చింది. ఇప్పటి వరకు 1.85 లక్షల ఇళ్లు గ్రౌండిరగ్ కాగా, 72,000 పురోగతిలో ఉన్నాయి. ప్రతి సోమవారం లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటివరకు 9,000 మందికి రూ.590 కోట్ల వరకు చెల్లించారు. మరో 2,000 మందికి చెల్లించాల్సి ఉంది. గ్రామాల్లో బ్యాంకు అకౌంట్‌లను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోని వారు చాలా మంది ఉన్నారు.

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు



(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత జెమిని కిరణ్, సుప్రియ, రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి రవి గుప్తా తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. సమ్మెకు దారితీసిన పరిస్థితులను, పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు మంత్రికి వివరించారు. కార్మికుల జీవన వ్యయాన్ని అర్థం చేసుకున్నామని, అయితే చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచించారు. జీవన వ్యయం పెరిగినందున తమ వేతనాలను 30 శాతం పెంచాలని ఫెడరేషన్ డిమాండ్ చేస్తుండగా, ఈ ప్రతిపాదన చిన్న, మధ్య తరహా చిత్రాలకు తీవ్ర భారంగా మారుతుందని నిర్మాతలు వాదిస్తున్నారు. థియేటర్లకు ప్రేక్షకుల రాక తగ్గడం, ఓటీటీ డీల్స్ బలహీనపడటం వంటి కారణాలను వారు ముందుకు తెస్తున్నారు. ప్రస్తుతం ఇరు పక్షాల మధ్య చర్చలు కొనసాగుతుండటంతో, ఈ సమ్మెకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

# సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో 2019లో నమోదైన కేసులో సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ హైకోర్టు తుదిఉత్తర్వులు జారీ చేసింది. హుజూర్‌నగర్ ఉప ఎన్నిక సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు గరిడేపల్లి పీఎస్‌లో అప్పటి ఎంపీ రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై 2019, జనవరి 19న ఎఫ్ఐఆర్ నమోదైంది.

ఎలాంటి అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పొనుగోడులో సమావేశం నిర్వహించారన్నది ఫిర్యాదు. ఆధారాలు లేకుండా తనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి.. ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ ఆదేశాలిచ్చారు.

**ట్రయల్‌కోర్టుకు హాజరు నుంచి మినహాయింపు..**

వరంగల్ జిల్లా కమలాపూర్ పీఎస్‌లో నమోదైన కేసులో ట్రయల్ కోర్టుకు హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను, ఫిర్యాదుదారును ఆదేశించింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది. హుజూరాబాద్ ఎన్నికల సమయంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి దాదాపు 2,500 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారన్న ఫిర్యాదు మేరకు రేవంత్‌పై కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించారు.

# రైతు బీమా దరఖాస్తుకు 3 రోజులే అవకాశం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అన్నదాత కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలుస్తున్న రైతు బీమా పథకం దరఖాస్తుకు మరో మూడు రోజులు మాత్రమే ఉంది. 2018లో ప్రారంభమైన ఈ పథకంతో అనేక మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఆగస్టు 13వ తేదీలోపు అర్హులైన కర్షకులు పేర్లు నమోదు చేసుకోవాలి. ఒక సంవత్సరం వరకు బీమా కాల పరిమితి ఉంటుంది. కాగా ఈసారి ఈ పథకం ప్రారంభం ఒక నెల ఆలస్యమైంది. రెండు రోజుల్లోనే అర్హులైన రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ, యాప్‌లో వివరాల నమోదు ప్రక్రియ చేపట్టేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

1966నుంచి 2007 మధ్యకాలంలో జన్మించిన వారు రైతు బీమా పథకానికి అర్హులు. అలాగే పట్టాదారు పాసుపుస్తకం కలిగిన వారై ఉండాలి. దరఖాస్తు సమయంలో పట్టాదారు పాస్ పుస్తకం, ఆధారు కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను సంబంధిత ఏఈవోలకు ఇవ్వాలి. ఏవైనా సవరణలు ఉంటే ఈ నెల 12లోగా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి చేసుకునే వెసులుబాటు ఉంది. రైతుల సహజ మరణం లేదా ఏ కారణం వల్ల మరణించినా వారి కుటుంబానికి రూ.5 లక్షల బీమా మొత్తాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది.

జూన్ 5వ తేదీ నాటికి పాస్ పుస్తకం పొందిన వారు మాత్రమే రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు గోపీ తెలిపారు. రైతు బీమా దరఖాస్తు ఈ నెల 14తో గడువు ముగుస్తున్నందున అంతకు ముందే కొత్త పట్టాదారులను నమోదు చేసేందుకు వ్యవసాయ శాఖ ఈ నెల 13 నాటికే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ఆదేశించింది. కొత్త పట్టాదారులను గుర్తించి వారికి సమాచారం ఇవ్వాలని తెలిపింది. 9, 10 తేదీల్లో శనివారం, ఆదివారం సెలవు రోజులు అయినందున నమోదు వీలు కాలేదు. అలాగే రాష్ట్రంలో భారీ వర్షాలు, పొలం పనుల దృష్ట్యా రైతులు ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవడం కాస్త కష్టమైన పనే. దీంతో దరఖాస్తు గడువు ఈ నెల 20 వరకు పెంచాలని రైతులు కోరడంతో వ్యవసాయ శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది.



# రామ రాజ్యం అంటే దొంగ ఓట్లతో దొడ్డిదారిన అధికారంలోకి రావడమా?

(మొదటి పేజీ తరువాయి)

హర్యానా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలు వెల్లడించగా, ప్రజా తీర్పును దొంగ ఓట్లతో తారుమారు చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ తప్పులను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని ఆమె విమర్శించారు.

ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకున్న బీజేపీ ఇప్పుడు ఎన్నికల కమిషన్‌ను తన అధికారం కోసం వాడుకుంటోందని మంత్రి సీతక్క ఆరోపించారు. “ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన బలమైన ఆయుధం. ఇప్పుడు ఆ ఆయుధాన్ని కూడా దొంగిలించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు” అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీకి దేశ ప్రజల మద్దతు ఉందని పేర్కొంటూ, బీజేపీ నిర్ణయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ఎండగడతామని, గ్రామాల్లోకి రానివ్వకుండా ప్రజలే అడ్డుకుంటారని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# కొండా సురేఖ ఇంటి ముందు ఉద్రిక్తత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



హన్మకొండలోని మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయ పాత్రకు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తూ వారు నిరసనకు దిగారు. అక్షయపాత్రకు మధ్యాహ్న భోజన పథకాన్ని కేటాయించే ప్రతిపాదనను విరమించుకోవాలని నినాదాలు చేశారు. ఈ నిర్ణయం కారణంగా మధ్యాహ్న భోజన పథకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రతిపాదనను విరమించుకోకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే 8 నెలల పెండిరగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. సురేఖ ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకుని, చెదరగొట్టారు.

# హైదరాబాద్‌పై వరుణుడి పంజా

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం కురుస్తోంది. మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, యూసఫ్‌గూడ, బోరబండ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, కుత్బుల్లాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, మల్లంపేట, కొంపల్లి, సుచిత్ర, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, బాలానగర్ వంటి ప్రాంతాల్లో వర్షం పడుతోంది. సికింద్రాబాద్ పరిధిలోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, పారడైస్, బేగంపేట, మారేడ్‌పల్లి, చిలకలగూడలో వర్షం ప్రాంతాల్లో వర్షం కురిసింది. మాదాపూర్ గచ్చిబౌలి రాయదుర్గం తదితర ప్రాంతాల్లో చిరుజల్లులు పడ్డాయి. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హయత్‌నగర్‌లో హైవేపై ఇరువైపులా వరద నీరు నిలిచిపోవడంతో జాతీయ రహదారిపై వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. నగరంలో పలుచోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో కార్యాలయాల నుంచి ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, మియాపూర్, లింగంపల్లి, హైటెక్ సిటీకేపీహెచ్‌బీ మార్గం, నల్లగండ్ల ఫ్లైఓవర్ నుంచి బీహెచ్ఈఎల్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. అన్ని ప్రధాన కూడళ్లలో వర్షపునీరు రోడ్లపై నిలవకుండా ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది, హైడ్రా సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అయితే కాసేపట్లోనే భారీవర్షం కురుస్తుండటంతో రోడ్లపై భారీగా వర్షపు నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్సులు నెమ్మదిగా నడవడంతో చాలా మంది మెట్రో రైలును ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా అన్ని మెట్రో స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ప్రధాన స్టేషన్లలో మెట్రోలోకి వెళ్లే అవకాశం కూడా ఉండటం లేదు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో భారీ వర్షం కురవడంతో వాగులు ఉధృతంగా పొంగిపొర్లుతున్నాయి. ఈసీ, మూసీ వాగులు పెద్ద ఎత్తున పారుతుండడంతో గండిపేట్, హిమాయత్ సాగర్ జలాశయాలలోకి పెద్ద ఎత్తున నీరు చేరుతుంది. చేవెళ్ల మండలం పరిధిలోని దేవరంపల్లి ఈసీ వాగు, ధర్మసాగర్ దేవుని ఎర్రవల్లి వాగు పొంగిపొర్లుతుండటంతో రోడ్డుపై నీరు చేరింది. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతోంది.



హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన సోమవారంమీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పని చేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడిరచారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కూడా.. జీతాలు పెంచే అంశంపై పరిశీలన చేస్తుందని తెలిపారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఎక్కువ గంటలు పనిచేస్తే.. ఓవర్ టైమ్ ఇవ్వాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని రంగనాథ్ వెల్లడిరచారు.

# సాంకేతిక సమస్యలే కారణం

(మొదటి పేజీ తరువాయి)

బిల్లుల చెల్లింపులకు ఇది ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆధార్ కార్డు నంబరు ద్వారా బిల్లులు ఇవ్వాలని నిర్ణయించడంతో హౌసింగ్ శాఖ లబ్ధిదారులు అందించిన అకౌంట్ నంబరుకు ఆధార్ కార్డు లింక్ ఉందో లేదో బ్యాంకులకు వెళ్లి తెలుసుకోవాల్సి ఉంది. కొందరు లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో అకౌంట్ నంబరు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ కూడా తప్పుగా నమోదు చేసినట్లు తమ పరిశీలనలో తేలిందని, అందుకే ఆధార్ కార్డు నంబరు ద్వారా బిల్లులు ఇవ్వాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. సోమవారం నుంచే ఈ విధానం అమలు అవుతుందని వివరించాయి.

నాలుగు దశల్లో బిల్లుల చెల్లింపు : రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారు. అనర్హులు, అవకతవకలకు తావు లేకుండా ఏఐని ఉపయోగిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుడికి రూ.5 లక్షలు 4 విడతల్లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే ప్రతి సోమవారం నిధులను బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. నిధుల విడుదల దశలను గృహ నిర్మాణ శాఖ అధికారులు తెలిపారు.

లబ్ధిదారుడు ఇల్లు నిర్మించే స్థలంలో ముగ్గు పోయగానే కొలతలు వేసి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక ఇందిరమ్మ ఇంటి యాప్ (టీజీహెచ్‌సీఎల్)లో ఫొటో తీసి ఆక్షాంశ, రేఖాంశాలతో జియో ట్యాగింగ్ చేస్తారు. ఆ స్థలంలోనే 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుంది.

`ఒకటో దశ : బేస్‌మెంట్ నిర్మాణం పూర్తవగానే పురపాలక స్థాయిలో వార్డు అధికారి గ్రామ పంచాయతీ స్థాయిలో కార్యదర్శి స్వయంగా వచ్చి పరిశీలిస్తారు. అనంతరం ఫొటో తీసి యాప్‌లో నమోదు చేస్తారు. అది మండల హౌసింగ్ ఏఈకి చేరుతుంది. అధికారులు స్వయంగా పరిశీలించి ఫొటో తీసుకుని డీఈ లాగిన్‌కు చేరవేస్తారు. పరిశీలించాక గృహనిర్మాణ శాఖ పీడీకి సిఫార్సు చేస్తారు. అక్కడి నుంచి జిల్లా కలెక్టర్ లాగిన్‌కు వెళ్తుంది. వారు నిర్ధారించుకున్నాక రూ.లక్ష నగదు లబ్ధిదారుడి బ్యాంకు అకౌంట్‌లో వేస్తారు.

`రెండో దశ : ఇంటి పైకప్పు వేసేంత ఎత్తు గోడలు నిర్మించాక మరోసారి అదే పద్ధతిలో అధికారులు పరిశీలించాక గృహనిర్మాణ శాఖ పీడీకి సిఫార్సు చేస్తారు. అక్కడ నుంచి జిల్లా కలెక్టర్ లాగిన్‌కు వెళ్తుంది. వారు నిర్ధారించుకున్నాక రూ.లక్ష నగదు లబ్ధిదారుడి అకౌంట్‌లో జమ చేస్తారు.

`మూడో దశ : ఇంటి పైకప్పు సిమెంటు స్లాబ్ పూర్తి అయ్యాక మరోసారి క్షేత్రస్థాయి నుంచి అధికారులు పరిశీలన చేసి ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు. ఈ సారి జిల్లా కలెక్టర్ రూ. 2 లక్షలు అకౌంట్‌లో జమ చేస్తారు.

`నాలుగో దశ : ఇంటికి ప్లాస్టింగ్, వాష్‌రూమ్ నిర్మాణం పూర్తి చేసి రంగులు వేశాక ఇల్లు నిర్మాణ పూర్తి అవుతోందని నిర్ధారిస్తూ ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తే మరో రూ.లక్ష అకౌంట్‌లో జమ చేస్తారు.









# హక్కుల సాధన కోసం దళిత క్రైస్తవుల శాంతి ర్యాలీ

- **సమాన హక్కుల డిమాండ్‌తో దళిత క్రైస్తవుల నిరసన**
- **దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ఏకస్వరం**
- **న్యాయం కోసం దళిత క్రైస్తవుల శాంతియుత పోరాటం**
- **ప్రత్యేక హక్కుల సాధన లక్ష్యంగా శాంతి ర్యాలీ**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండ సీబీసీ చర్చి నుండి వరంగల్, హనుమకొండ కలెక్టరేట్ ల వరకు దళిత క్రైస్తవుల నిరసన శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో త్రీ నగరానికి చెందిన అన్ని డినామినేషన్లకు చెందిన పాస్టర్లు, ఫాదర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచే క్రైస్తవ సంఘాలు కుల, మత, పేద, ధనిక అనే భేదం లేకుండా వైద్య, విద్య, సామాజిక రంగాలలో ప్రభుత్వంతో సమానంగా నిస్వార్థ సేవలు అందిస్తున్నాయని నిర్వాహకులు గుర్తుచేశారు. కానీ స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు గడిచినా దళిత క్రైస్తవుల సామాజిక, ఆర్థిక, విద్యా, ఆరోగ్య స్థితి పెద్దగా మారలేదని, ఇంకా వెనుకబాటుతనం కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

మతం మారినా వారి సామాజిక స్థాయి మారలేదని కళేల్కర్ కమిషన్ (1955), ఏలయ పెరుమాళ్ కమిషన్ (1969), మండల కమిషన్, మైనారిటీ కమిషన్ (1980), రంగనాథ్ మిశ్రా కమిషన్ (2007) నివేదికలు ధృవీకరించాయని పేర్కొన్నారు. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలను స్వీకరించిన దళితులకు రాజ్యాంగ సవరణల ద్వారా రిజర్వేషన్లు, హక్కులు కల్పించగా, క్రైస్తవ మతం స్వీకరించిన దళితులు మాత్రం ఆ హక్కులు కోల్పోయారని వివరించారు.

1956లో సిక్కు మతం, 1990లో బౌద్ధ మతం స్వీకరించిన దళితులకు ఎస్సీ ఆర్డర్ 1950 సవరణలు జరగగా, అదే హక్కులు దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఇవ్వాలని, అందుకు ఎస్సీ ఆర్డర్ 1950ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ సవరించకపోవడం వల్ల రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్‌లు మాత్రమే కాకుండా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం రక్షణ కూడా దళిత క్రైస్తవులకు లభించకపోవడం వల్ల ఉపాధి, భద్రత కరువైందని తెలిపారు. ఈ సందర్భంగా బెత్లెహేము బాప్టిస్ట్ చర్చ్ హనుమకొండ పాలెం సంఘ కార్యవర్గం, యవన సమాజం, త్రీ నగర దళిత క్రైస్తవ సంఘాలు, కోర్ కమిటీ, నిర్వహణ కమిటీ సభ్యులు వరంగల్, హనుమకొండ కలెక్టర్లకు వినతి పత్రం సమర్పించారు.

# సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- **వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు.**

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను హౌసింగ్ ఎండి వి.సి గౌతమ్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట రామిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే నాగరాజు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఇంటి నాణ్యత తదితర విషయాలను తెలుసుకొని లబ్ధిదారులు నిర్ణీత కాలవ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు పతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని తెలియజేశారు. అందరికీ ఒకేసారి ఇల్లు రావని మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడుదల అవకాశం వస్తుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక పాలసీ తీసుకువచ్చి ప్రభుత్వం రవాణా ఖర్చుతో లబ్ధిదారులకు ఇసుక అందిస్తుందని అదేవిధంగా లబ్ధిదారులందరూ నిర్ణీత కాలవ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, చిర్ర విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సింగరేణి కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలి

- **ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**



స్థానిక సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి ఉద్యోగులు నివసిస్తున్న పి.వి.ఎన్ కాలనీలో వరుస దొంగతనాలు జరుగుతున్నందున కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలని జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ కు వినతిపత్రం ఇచ్చిన సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు.

బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో సత్తుపల్లి నుండి అత్యధిక బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు నివసిస్తున్న కాలనీ లో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలని కోరుతూ, కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండడం వల్ల వరుసగా దొంగతనాలు జరుగుతున్నందున కాలనీ కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని యాజమాన్యం కాలనీ లో భద్రతా నిమిత్తం చెక్ పోస్ట్ నిర్మించి సెక్యూరిటీ గార్డ్ ని నియమించాలని, కాలనీ చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కాలనీ ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, సోలార్ ఫెన్సింగ్ తో పాటు సైరన్ మోగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో కోటర్స్ మెయిన్ డోర్స్ కు సెంట్రల్ లాకులు అమర్చాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ సానుకూలంగా స్పందించి తమపై అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్, రామారావు (ఫిట్ సెక్రటరీ, జె.వి. ఆర్ ఓసి), బాలాజీ (ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ, జే.వి. ఆర్ సి.హెచ్.పి) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, నాయకులు రషీద్, రఫీ, దావుద్, సదానందం, పొట్టి కిరణ్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య , రాజేందర్, సదానందం, మురళి, హఫీజ్, కలవల శ్రీనివాస్, కట్ట కృష్ణ, రవి కాంత్, రామంచి రాజయ్య, కే.రవి ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.


## డ్రంకన్ అండ్ డ్రైవ్ పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్...

- **65 కేసులు నమోదు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 65 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో శని, ఆది వారాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 16 కార్లు, 10 ఆటోలు, 39 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గత వారం రోజుల్లో 32 సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్ కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు.



# ఎమ్మెల్యే మట్టా రాగమయిని సన్మానించిన అడపా అనిల్ చౌదరి..

- **రక్తదానం చేసిన యువనేత అనిల్ చౌదరి..**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, యువనేత అడపా అనిల్ చౌదరి సన్మానించారు. సోమవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె జన్మదినం సందర్భంగా ఆమెకు అనిల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనకల్లు గ్రామ నాయకులతో కలిసి ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన ఆనతికాలమైన సత్తుపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. తొలుత నూతనకల్ నుండి తల్లాడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు , ఎగ్జామ్ ఫ్యాట్స్ అందజేశారు. అనంతరం తల్లాడలోని ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా తల సేమియా బాధితులకు ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో అడపా అనిల్ చౌదరి రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య, వీరబాబు, వరికొల్లు వంశీ , శ్రీకాంత్, బుజ్జిబాబు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలు పేదలకు భాసటగా నిలిచాయి

- **వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డులు సోమవారం రోజున హసన్ పర్తి మండల పరిధిలోని డివిజన్ల, గ్రామాల లబ్ధిదారులకు కేడీఆర్ ఫంక్షన్ హాల్ లో వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్యశ్రీ, 104,108, తెల్ల రేషన్ కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఇల్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కిరణ్, సురేందర్ రెడ్డి, వెంకటస్వామి, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నాగమణి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

- **నాగమణి మృతి పార్టీకి తీరని లోటు: మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్యకర్త నాగమణి ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడం తో పాటు, మహిళా కార్యకర్తలకు మార్గదర్శకత్వం వహించిన వ్యక్తిగా నాగమణి గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఆమె పార్టీ పట్ల చూపిన నిబద్ధత, సేవా భావం మరువలేనిదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేసిన స్ఫూర్తిదాయక నాయకురాలిగా ఆమె నిలిచారని గుర్తు చేశారు. ఆమె మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చిన్న మండవ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం పరిధిలోని చిన్న మండవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మరిదు రామకృష్ణ మొచర్ల మాణిక్యమ్మ మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేయడం జరిగింది.. సందర్భంగా ఆయన ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి గృహం లేదనే మాటలేకుండా ఉండాలని నియోజకవర్గానికి 35,000 మంజూరు చేయడం జరిగిందని అన్నారు... గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా మభ్యపెడితే ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరిగి దని అన్నారు... ఈ కార్యక్రమంలో మొచార్ల సిల్వా రాజు, మొచర్ల హరిబాబు,పర్చగని సతీశ్, పర్చగని సీతయ్య, మొగిలి వేంకటేశ్వర్లు, వళ్లపట్ల రమేష్, కాసీమల ప్రకాశం , కాశిమల లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు...



## ఘనంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు..

- **ముఖ్యఅతిథిగా హాజరైన..**
- **కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు & టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలగవరం గ్రామం లోని
ఎం పీపీఎస్ స్కూల్లో విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టి విద్యార్థులకు
నోట్ బుక్స్. ప్యాడ్స్.పెన్నులు. పెన్సిల్లు. స్కేలు. తదితర సామాగ్రి పంచి పెట్టారు.

ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాసరావు, సిలువేరు నరసింహారావు, భూక్య కాళోజి, బుజ్జిబాబు, ఏసుదాసు, మస్తాన్, నరసింహారావు, రామ్ కోటి, తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# గురుకులాల సరుకుల టెండర్లు పాత విధానంలోనే కొనసాగాలి

- ప్రజావాణిలో పిర్యాదు చేసిన టెండర్ దారులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

20252026 విద్య సంవత్సరానికి కూరగాయలు, కోడిగుడ్లు మటన్ ప్రొవిజన్స్ సరఫరాలో ప్రభుత్వం కొత్త విధానం అనుసరిస్తుండడంతో సోమవారం టెండర్ దారులు ప్రజావాణిలో కలెక్టర్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గురుకులలో కష్ట నష్టాలకు ఓర్చుకొని అన్ని రకాల సరుకులు అందజేశామని చెప్పారు. ఇప్పటికి ఇంకా నాలుగు నెలల నుండి మాకు ఎటువంటి బిల్లులు ప్రభుత్వం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త టెండర్లో సరికొత్త నియామలు పెట్టి మమ్మల్ని తప్పించాలని ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. కొత్త టెండర్ విధానం మార్చుట, టెండర్లో అధిక ఈ యం డి మార్చుట, పాట టెండర్ విధానం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సాయంత్రం 4 గంటల నుండి కాకుండా 6 గంటల వరకు కాకుండా యధావిధిగా గత సంవత్సరం విదంగా సరుకులు తీసుకునే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త టెండర్లో కోడిగుడ్లు టెండర్ మార్చి పాట టెండర్ విధానం కొనసాగించాలని కోరారు. పాత టెండర్ విధానాన్ని అనుసరించే వరకు నేటి నుండి అన్ని గురుకులాలలో కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, చికెన్, మటన్, ప్రొవిజన్స్, క్యాటరింగ్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెండర్ దారులు రామాంజనేయులు, చందు తదితరులు పాల్గొన్నారు.



# అన్నారుగూడెం ఎస్సీ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ..





- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన..
- జిల్లా బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం ఎస్సీ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం బిజెపి జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి హాజరై అన్నారుగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ సమస్యలను వినతి పత్రంలో కలెక్టర్ కి భాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు అందజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

అన్నారు గూడెం ఎస్సీ కాలనీవాసులు ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా ఉన్నటువంటి కాలనీలో వారు పలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ కాలనీవాసుల మధ్యలో ఎన్ఎస్పి సిరిపురం మేజర్ ప్రవహిస్తూ ఉన్నందున ఆ కాలువలో నీరు అంతా కూడా కాలనీవాసుల ఇండ్లలోకి చేరడం వల్ల మురుగునీటి సౌకర్యం ఏమాత్రం కూడా లేదు ఏ చిన్న వర్షం కురిసిన కూడా కాలనీ వాసుల ఇండ్లన్నీ జలమయం అవుతున్నాయి.. నీరు నిలువట వలన కాలనీవాసులు పలు రకాల రోగాలతో బాధపడుతూ ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయాన్ని భాజాపా జిల్లా నాయకులు ఆ పతి వెంకట రామారావు ఈరోజు కాలనీలో పర్యటించి పర్యవేక్షించి కాలనీ ప్రజల సమక్షంలో అందరి సంతకాలు సేకరించి కాలనీ సమస్యను ఖమ్మంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రంలో సమర్పించారు. ఈ వినతిలో గ్రామం మధ్యలో ప్రవహిస్తున్న ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా సిమెంట్ లైనింగ్ చేసి నీటిని బయటకు రాకుండా చేసి ప్రమాదాలు జరగకుండా కాలువ కట్టకు ఇరువైపుల ఫెన్సింగ్ వేసి మరల ఎస్సీ కాలనీవాసులకు డ్రైనేజీ సౌకర్యము కల్పించి ఎస్సీ కాలనీలో ఆగుతున్న మురుగునీరుని ప్రత్యేక (డ్రాయిన్) మురికి కాలువలు వేసి ఎస్సీ కాలనీవాసులను ఆదుకోవాలని వినతి పత్రంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వినతిపత్రం అందజేసేవమని కార్యక్రమంలో కాలనీవాసులు కి సింది, ప్రసాదు,కృష్ణ, బాబు, వీరభద్రం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ చందు నాయక్..

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**






ఖమ్మం జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్ తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. బిల్లుపాడు గ్రామంలో జరుగుతున్న ఫీవర్ కేసుల గుర్తింపు సర్వే కార్యక్రమంలో పరిశీలించినారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల నందు నేషనల్ డి వార్మింగ్ కార్యక్రమంను తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ కే ప్రత్యూష ప్రారంభించారు. తల్లాడ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులుపురుగుల నివారణ మందు ఆల్బెండజోల్ మాత్రను మింగించారు.

ఈ సందర్భంగా పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, కమల ఝాన్సీ లక్ష్మి భద్రమ్మ, ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ నవ్య సూపర్వైజర్స్ రాజారాణి , సత్యవతి, పల్లె దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిఎంజెఎఫ్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన సిఐ ప్రవీణ్ కుమార్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోతెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (టిఎంజెఎఫ్) రాష్ట్ర 2వ మహాసభ పోస్టర్‌ను సోమవారం ధర్మసాగర్ సీఐ ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మాదిగ జర్నలిస్టులు సంఘటితంగా ముందుకు సాగుతూ వృత్తి పరంగా నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిజం సామాజిక బాధ్యత కలిగిన వృత్తి అని,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎంజెఎఫ్ ధర్మసాగర్ మండల ఇంచార్జ్ హన్మకొండ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు పృధ్వీరాజ్ , మాధ్యూ, రణధీర్,స్టీఫెన్,చిట్యాల రమేష్,అనిల్ ,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.








# తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినం సందర్భంగా తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే రాగమయి జన్మదిన వేడుకలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి ఎమ్మెల్యే రాగమయికి జన్మదిన శుభాకాంక్షలు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ తరపునుంచి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అటు వైద్యరంగంలోనూ ప్రజలకు అండదండగా ఉంటూ, సత్తుపల్లి నియోజకవర్గం లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీరుస్తూ ఉంటూ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ జీవితం ప్రజా సేవకు అంకితం చేశారని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గంలో ఒక మహిళ ఎమ్మెల్యేగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు సత్తుపల్లి నియోజకవర్గంలో చేపట్టి తెలంగాణ రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందస్తు ఉంచిన టిపిసిసి జనరల్ సెక్రటరీ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అని ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు అని.ఇలాంటి మహోన్నమైన వ్యక్తులు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని యొక్క కృప ఎమ్మెల్యే రాగమయి దంపతులపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమాన కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ యువసేన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అదేవిధంగా:-**

బిల్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకున్నారు. అదేవిధంగా నోట్ బుక్స్ విద్యార్థులకు అందజేశారు.

# వికాస్‌నగర్‌లో బంజారా తీజ్ ఉత్సవాలకు సిద్ధం

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

ఈనెల 12 నుండి 21 వరకు హనుమకొండ వికాస్ నగర్ తీజ్ ప్రాంగణంలో జరగనున్న బంజారా తీజ్ ఉత్సవాల ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. వికాస్ నగర్ బంజారా తీజ్ నిర్వహణ కమిటీ కన్వీనర్ వి.ఎన్. నాయక్ పర్యవేక్షణలో ఏర్పాట్ల పనులు జరుగుతున్నాయి.

ఉత్సవాలను జయప్రదం చేయడానికి బంజారా ఉద్యోగులు, విద్యావంతులు, మహిళలు, బాలికలు అధిక సంఖ్యలో హాజరై బంజారాల ఐక్యతను చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత 8 ఏళ్లుగా వికాస్ నగర్ తీజ్ ప్రాంగణంలో ఐక్యంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. ఉత్సవాల్లో పాల్గొనదలచిన బంజారా కుటుంబాలు 12వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కమిటీ కోరింది. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వీరమ్మ గోపి సింగ్ నాయక్, పోరిక అర్పిత, ధరంసోత్ అనసూయ, బానోత్ సోనీ, బానోత్ పార్వతి, గూగుల్లోత్ గోపి సింగ్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, బానోత్ వసంత్ నాయక్, బానోత్ వెంకన్న నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, లావుడియా రాజు నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, భూక్య కిరణ్ నాయక్, బానోత్ దిలీప్ నాయక్, బానోత్ కిరణ్ నాయక్, జాటోత్ సమూలాల్ నాయక్, బానోత్ సందీప్ నాయక్, బానోత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మేదరులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

- ప్రతాపగిరి విజయకుమార్ డిమాండ్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**




మేదరులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయకుమార్ డిమాండ్ చేశారు.

నాచారం ఎక్స్ రోడ్‌లోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్లో, తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మేదరుల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బిసి జనాభా 56 శాతం పైగా ఉన్నప్పటికీ, బిసిఎ గ్రూపులోని మేదరులు అత్యంత వెనుకబడిన కులంగా ఉన్నారని గుర్తుచేశారు. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, బిసి రిజర్వేషన్ మరియు సాధారణ స్థానాల్లో సీట్లు కేటాయించాలని ఆయన కోరారు.

గతంలో అన్ని పార్టీలు మేదరుల ఓట్లు తీసుకొని అధికారంలోకి వచ్చినా, స్థానిక సంస్థల్లో లేదా నామినేటెడ్ పదవుల్లో వారిని ప్రోత్సహించలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఈ అన్యాయం సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోర్రీగల శ్రీనివాస్ మాట్లాడుతూ, మేదరులు అన్నిరంగాల్లో,వెనుకబడిపోయారని, వారి సమస్యలను పలుమార్లు ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. మేదరి ఫెడరేషన్‌కు నిధులు మంజూరు చేసి, సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ఫెడరేషన్ చైర్మన్‌ను నియమించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మేదరులకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్, రాష్ట్ర కోశాధికారి పాతకోటి ఉమ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్స్ కోస్గి మురళి కృష్ణ, ప్రతాపగిరి శ్రీనివాస్, మదిరే సత్యనారాయణ, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు దీకొండ సరిత సర్జు మోహన్, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి ప్రసాద్, పిల్లి సంజయ్ కిరణ్, పోతు పురుషోత్తం, మదిరే రవీందర్, సోషల్ మీడియా కన్వీనర్ ప్యారసాని శ్రీనివాస్, రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్ శివరాజ్, కోశాధికారి కనికరం రాకేష్, ప్రచార కార్యదర్శి వాసం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మైనర్ బాలికపై లైంగిక దాడి

-పోక్సో కేసు నమోదు

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

మండలానికి చెందిన ఓ మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన ఘటనపై ధర్మసాగర్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామానికి చెందిన జోగు ప్రవీణ్ ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి బాలికను వేధించాడని ఆరోపణ. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక








# ఢిల్లీలో నిరసన ర్యాలీలో వరంగల్ ఎంపీ కడియం కావ్య

ఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు:
కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయం వైపు చేపట్టిన నిరసన ర్యాలీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ పార్లమెంట్ ముఖ ద్వారం నుంచి కాంగ్రెస్, విపక్ష ఎంపీలు ర్యాలీ నిర్వహించారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమీక్షకు వ్యతిరేకంగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. గత ఎన్నికల్లో ఓట్ల దోపిడీ జరిగిందంటూ ఎంపీలు విమర్శలు వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వినతి

మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:
మౌలాలి విభాగానికి చెందిన ఆర్టీసీ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు, కాలనీలో నెలకొన్న డ్రైనేజీ ఉప్పొంగిపోవడం వంటి సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యను తక్షణమే పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీకి చెందిన హైదర్, అఫ్రోజ్, ఆరీఫ్, బిఆర్ఎస్ నాయకులు గద్వాల వంశీ ముదిరాజ్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- మంత్రి పొంగులేటి చొరవతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషకిరణాలు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:
పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం చెక్కులను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ. ఒక కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా భాగంగా ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 94మంది లబ్ధిదారులకు సుమారు రూ. 31 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు.
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు.



# ఉప్పల్,నారాపల్లి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలని వినతిపత్రం

ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:
ఉప్పల్ రింగ్ రోడ్ నుండి నారాపల్లి వరకు గల ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని కోరుతూ, మేడ్చల్ మరియు ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లు తోటకూర వజ్రేష్ యాదవ్, మందమల్ల పరమేశ్వర్ రెడ్డి లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సానుకూలంగా స్పందించి, వెంటనే రోడ్డును మరమ్మత్తు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన ప్రారంభం కావడానికి కేంద్రమంత్రితో మాట్లాడతానని తెలిపారు.









# తమిళనాడు నైవేలిలో బంజారా సంప్రదాయ తీజ్ వేడుకలు

నైవేలి (తమిళనాడు), తెలంగాణ ముచ్చట్లు:
బంజారా తీజ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో తమిళనాడు నైవేలిలో తొమ్మిది రోజులపాటు తీజ్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సుమారు 30 బంజారా కుటుంబాలు కలిసి, సంప్రదాయ పద్ధతిలో సేవాలాల్ మహారాజు పూజలు నిర్వహిస్తున్నాయి.ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం పెళ్లి కాని అమ్మాయిలు బుట్టలో నీరు పోసి పూజలు చేస్తుండగా, సాయంత్రం ఆటపాటలతో కూడిన సాంప్రదాయ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉద్యోగం కోసం వేర్వేరు ప్రాంతాల నుండి వచ్చిన బంజారా కుటుంబాలు ఒకే చోట చేరి తీజ్ వేడుకలు జరుపుకోవడం స్థానికులకు ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ వేడుకల్లో కేతావత్ సందీప్ కుమార్ మాధవి, నిహా శ్రీ, దీవిన్, సునీత శ్రీనివాస్ నాయక్, సౌజన్య గోవిందు నాయక్, శ్రీలక్ష్మి హరి కిరణ్, జీవిత ఉపేందర్, స్వాతి లచ్చిరాం, రమాదేవి సంతోష్, విజయలక్ష్మి నాగరాజు, సాహితీ నితిన్, ఇందు కృపాకర్, గౌతమి రాజ్ కుమార్, సుజాత శ్రీనివాస్, స్వప్న నరేష్, ఝాన్సీ శ్రీరాములు, ప్రియాంక లక్పతి, సునీత సునీల్, రాహుల్ తదితరులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

# పేదలకు వరంగా సీఎం సహాయనిధి

– లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నాచారం, తెలంగాణ ముచ్చట్లు:
ఉప్పల్ నియోజకవర్గం నాచారం విభాగంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ కారణాల వల్ల ప్రైవేటు వైద్యం పొందిన పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి వరంగా మారిందని తెలిపారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అందులో ఫాతిమా ఉన్నిసా రూ.21,000, నాచం నాగరాజు రూ.22,500, సుగుణ రూ.23,000 అందుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు సాయిజన్ శేఖర్, ఫాతిమా ఉన్నిసా, నాచం నాగరాజు, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం

- రాహుల్ గాంధీని అరెస్టు చేస్తే సహించేది లేదు
- వనపర్తి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:
సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. దొంగ ఓట్లు ఉన్నాయని ఆధారాలతో సహా నిరూపించి వాటిని తొలగించాలని శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని అరెస్టు చేసి బిజెపి తన వక్ర బుద్ధుని ప్రదర్శించిందని వారు పేర్కొన్నారు.ప్రజల కోసం అహర్నిశలు పరితపించే తమ నాయకుల పై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.గత పది రోజుల క్రితం దేశంలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదయి ఉన్నాయని వాటిని తొలగించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే అందుకు స్పందించిన బిజెపి ప్రభుత్వం ఆధారాలతో నిరూపించాలని నోటీసులు జారీ చేసింది. అందుకు సానుకూలంగా స్పందించిన గౌరవ రాహుల్ గాంధీ ఆధారాలతో సహా దొంగ ఓట్ల జాబితాలు బహిర్గతం చేశారు. వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని సోమవారం ఢిల్లీలో శాంతియుత నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ని అరెస్టు చేయడం బిజెపి దుర్మార్గపు పాలన చాటి చెబుతుందన్నారు.ప్రతిపక్షాల మద్దతుతో గద్దినెక్కిన బిజెపి పార్టీకి ఇదే చివరి అవకాశమని రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సత్యనారాయణ కాలనీ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

నాగారం, తెలంగాణ ముచ్చట్లు:
మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీలోని సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ భవనంలో ప్రధాన కార్యదర్శి బి.నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, బోర్వెల్ శ్రీనివాసరెడ్డి, కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# నులి పురుగుల నివారణకు మందుల పంపిణీ

కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:
ఉప్పల్‌లోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల కలిగే పరాన్నజీవుల ఇన్ఫెక్షన్ రేటును తగ్గించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. పేగు పురుగులను నిర్మూలించడం ద్వారా పిల్లలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి బిడ్డకు మాత్రలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.
ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వనమాల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హ్యారిసింగ్ రాథోడ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, ప్రేమ్, దూద భాస్కర్, విజయ్ అన్వర్, మహంకాళి రాజు, విజయ్ కుమార్, బాకారం అరుణ్, రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# టిఎంజెఎఫ్ రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయండి

## టిఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**
ఈ నెల 12న (నేడు) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (టిఎంజెఎఫ్) రాష్ట్ర 2వ మహాసభను అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బొల్లెపాక రాజేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాదిగ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సంఘ బలపాటుకు ఈ మహాసభ కీలకమని పేర్కొన్నారు.

జర్నలిస్టుల వృత్తి సమస్యలు, మాదిగ కమ్యూనిటీకి సంబంధించిన హక్కులు, సమస్యల పరిష్కారానికి టిఎంజెఎఫ్ నిరంతర కృషి చేస్తుందని రాజేష్ స్పష్టం చేశారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఈ మహాసభ చారిత్రాత్మక నిర్ణయాలకు వేదికవుతుందని ఆయన తెలిపారు. ప్రతి సభ్యుడు, మద్దతుదారుడు చురుకుగా పాల్గొని, ఈ మహాసభను విజయవంతం చేసి సంఘ బలాన్ని మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలకు చదరంగం బోర్డ్స్ పంపిణీ

- ప్రభుత్వ పాఠశాలలో చదరంగం ఆటపై ఆసక్తి పెంచేందుకు కృషి
- పాలమూరు ఎన్నారై ఫౌండేషన్

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**
పాలమూరు ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు చదరంగం బోర్డ్స్ ను పంపిణీ చేశారు. సోమవారం పెద్దమందడి మండలం బలిజపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదరంగం బోర్డులను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. గ్రామీణ ప్రాంతంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చదరంగం ఆటపై ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో మండల పరిధిలో 45 పాఠశాలలకు, 167 చదరంగం బోర్డ్స్, మరియు, కాయిన్స్ ఇవ్వడం జరిగిందని పాలమూరు ఫౌండేషన్ వారు తెలిపారు.




15 మంది విద్యార్థులకు ఒక చదరంగం బోర్డు, మరియు కాయిన్స్ కో
చొప్పున, పెద్దమందడి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలిజపల్లి జంగమయపల్లి నందు జరిగిన కార్యక్రమంలో వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నారై ఫౌండేషన్ సభ్యులు రవి శంకర్, మరియు మహిపాల్ రెడ్డి, విచ్చేసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలమూరు ఎన్నారై ఫౌండేషన్ వారికి, మండల విద్యాశాఖ అధికారి ఎస్. మంజులత, ప్రధానోపాధ్యాయులు, మరియు అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్.మంజులత, పెద్దమందడి మండలంలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు యస్.వర ప్రసాదరావు, శాంతన్న, బాణం విష్ణు, బలిజపల్లి జంగమయ్యపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందము వివిధ పాఠశాలల నుంచి విచ్చేసినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇదా సార్వభౌమ్యం!

నీతి నిజాయితీ
విలువల్ని పెంచు
భారతీయుడంటే
ఋషి సంప్రదాయం!

జనాన్ని అజ్ఞానంలో
ఉంచినంత కాలం
దేశానికి అధమత్వమే
సంప్రాప్తిస్తుంది!

మత రాజ్యం కాదు
మమతల రాజ్యం
మనుషుల రాజ్యం
తీసుకురావాలి!

పథకాలు పెట్టి
జనం డబ్బులే
జనానికి పంచే
రాజకీయాలొద్దు!

అదానీ పోతాడు
అంబానీ పోతాడు
రతన్ టాటా ఏడి?
అందరూ పోతారు!

కారే రాజులు.....
వారేరీనాడు?
పోతన అడిగాడు!
నాదీ అదే ప్రశ్న!

జవాబు చెప్పండి
ఐదేళ్ళ తర్వాత
మీరెక్కడుంటారు?
మీ రాజ్యం ఎక్కడ?

అందుకే చెపుతున్నా
డబ్బులుపంచొద్దు
'సమాజస్పృహ'పెంచు
వైజ్ఞానికుల్ని చెయ్యి!

కేవలం ఓట్లకోసం
రాజకీయాలుచేసి
ఇంటా బైటా మనకు
అపఖ్యాతితేవద్దు!

బతుకుతెరువుకై
మన యువతను
విదేశాలుపోనివ్వకు
మేకినిండియా!

ఎవడో మనవాళ్లకి
సంకెళ్లు బేడీలు వేస్తే
నోరెత్తలేనిదుస్థితి!
ఇదా సార్వభౌమ్యం?

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# వెస్లీ పాఠశాల విద్యార్థులకు దారి కల్పించాలని డిమాండ్

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**
ఉప్పల్ నియోజకవర్గం నాచారంలో వెస్లీ స్కూల్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాఠశాలకు వెళ్లే దారిని కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. పేద విద్యార్థుల కోసం దాతల సహకారంతో ఎన్నో సంవత్సరాలుగా వెస్లీ ఎయిడ్ పాఠశాల నడుస్తున్నప్పటికీ, ఇప్పుడు పాఠశాలకు వెళ్లే మార్గం మూసుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.
వెస్లీ స్కూల్ వరకు సీసీ రహదారి వేసి, పక్క నుండి కొద్ది దూరం మాత్రమే నిర్మించి ఆపివేశారని తెలిపారు. ఆ తరువాత, ఆ మార్గంలో ఒకరు తమ భూమి అని చెబుతూ కాంపౌండ్ వాల్ నిర్మించగా, మరొకరు భవన నిర్మాణ పనులు ప్రారంభించారని విద్యార్థులు ఆరోపించారు.
ఈ పరిస్థితి వల్ల విద్యార్థులు మట్టి రోడ్డులో నడవాల్సి వస్తోందని, పాఠశాల దారి పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అడ్డంకులపై వెంటనే విచారణ జరిపి, పేద విద్యార్థులకు పాఠశాలకు సులభంగా వెళ్లే మార్గం కల్పించాలని పూర్వ విద్యార్థులు కోరారు.ఈ కార్యక్రమంలో నందికొండ శ్రీనివాస్ రెడ్డి, బుధాని సదానందం, వెస్లీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాగనూషణం, పిటి మాస్టర్ ఎమ్మ్యునైల్ తదితరులు పాల్గొన్నారు.






# నులి పురుగుల నివారణకు చర్యలు

- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**
మల్కాజ్గిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ విభాగం లోని మధుసూదన నగర్‌లో గల విజయ మేరీ పాఠశాలలో నులి పురుగుల సమస్య కారణంగా పిల్లలు అనారోగ్యానికి గురవుతున్న నేపథ్యంలో, వీటిని నిర్మూలించి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గౌతమ్ నగర్ విభాగ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 1 నుండి 19 ఏళ్లలోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల రక్తహీనత, కడుపునొప్పి, ఆకలి తగ్గడం, బలహీనత, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో విజయ మేరీ పాఠశాల ప్రతినిధి భీష్మారెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్‌ఎంలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా ఫెర్టిలిటీ & ఐవిఎఫ్ సెంటర్ ప్రారంభం

**ఏఎస్‌రావు నగర్, తెలంగాణ ముచ్చట్లు:**
ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్‌రావు నగర్ విభాగంలోని పరిమల్ నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా ఫెర్టిలిటీ & ఐవిఎఫ్ సెంటర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతిప్రజ్వలన చేసి, నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగ్ అంకారి, తిరుపతి గణపతి, క్రాంతిర్మయి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ పటేల్, కుమారస్వామి, రహీం తదితరులు పాల్గొన్నారు.

# మారుతి కార్ల భద్రతపై కీలక ముందడుగు

భారతదేశపు అగ్రగామి కార్ల తయారీదారు మారుతి సుజుకి భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా, కంపెనీ నెక్సా మరియు అరీనా సెగ్మెంట్లకు సంబంధించి అధునాతన భద్రతా ఫీచర్లను తీసుకొచ్చింది. ముఖ్యంగా, వారి తాజా డిజైర్ మోడల్ దీచీజAూ నుంచి 5స్టార్ రేటింగ్‌ను సొంతం చేసుకోవడం గర్వకారణం. ఇది భారతదేశంలో అతి మొదటి 5స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందిన సెడాన్‌గా నిలిచింది. నెక్సా రిటైల్ చానెల్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మారుతి రెండు సేఫ్టీ ఇనిషియేటివ్‌లను లాంచ్ చేసింది ం 'నెక్సా సేఫ్టీ షీల్డ్' మరియు 'అరీనా సేఫ్టీ షీల్డ్'. ఈ సందర్భంగా మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, 'వాహన భద్రతకు కంపెనీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోంది. కొత్త నిబంధనలు రావడానికి ముందే మేము చర్యలు చేపట్టాం,' అని తెలిపారు. ఇప్పటికే 14 మోడళ్లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను స్టాండర్డ్‌గా అందిస్తోంది మారుతి. దీనితో పాటు ఈఎస్‌పీ (ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్), హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీఎస్ విత్ ఈబీడీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు వంటి కీలక భద్రతా ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. %Iూాఖీ Iశ% చైల్డ్ సీటింగ్ యాంకరేజ్‌లు కూడా అన్ని కార్లలో ఉండటం విశేషం.ఇన్విక్టో, గ్రాండ్ విటారా వంటి ప్రీమియం వేరియంట్లలో మరింతగా సేఫ్టీ అప్గ్రేడ్ చేశారు. ఇందులో లెవెల్ 2 AణAూ, 360 డిగ్రీ కెమెరా, హెడ్స్అప్ డిస్ప్లే వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. ఇవి డ్రైవింగ్‌ను స్మార్ట్‌గా, సురక్షితంగా మార్చేలా పనిచేస్తాయి. అత్యధికంగా ఎదురుచూసిన డిజైర్ 5స్టార్ రేటింగ్ సాధించింది. ఇది మారుతి భద్రతా ప్రమాణాల పట్ల చూపుతున్న నిబద్ధతను నిరూపిస్తుంది. బాలెనో మోడల్ కూడా 4స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. ఈ విజయాల వెనుక కంపెనీ కఠినమైన టెస్టింగ్ విధానాలు ఉన్నాయి. రోహ్తక్‌లోని మారుతి యొక్క Rడణ సెంటర్‌లో ప్రతి మోడల్‌ను 50కిపైగా క్రాష్ టెస్టులకు గురిచేస్తున్నారు. ఇందుకు కంపెనీ రూ. 3,800 కోట్లు వెచ్చించింది. హ్యాచ్‌బ్యాక్‌లు నుండి ఎస్‌యూవీల వరకు అన్ని వాహనాలను తగిన భద్రతా ప్రమాణాలతో మార్కెట్లోకి తీసుకురావడమే మారుతి లక్ష్యం.మారుతి సుజుకి తీసుకుంటున్న ఈ చర్యలు వినియోగదారుల భద్రతకు పెద్ద బూస్ట్. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాలన్న ధ్యేయంతోనే మారుతి ముందడుగు వేస్తోంది. వారి మాటలకంటే, తీసుకుంటున్న చర్యలే దీనికి నిదర్శనం.






# కాప్రా చెరువు డ్రైనేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**
కాప్రా చెరువుకు వర్షపు నీటిని మళ్లించే డ్రైనేజ్ లైన్ పనితీరును స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అధికారులు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నెలలో ఈశ్వరిపురి హైటెన్షన్ రహదారి నుండి రెండు లైన్లు, క్లాసిక్ ఎన్‌క్లేవ్ నుండి ఒక లైన్‌గా స్ట్రోమ్ వాటర్ డ్రైన్ వ్యవస్థను నిర్మించామని తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా వర్షపు నీరు సక్రమంగా చెరువుకు చేరి, రోడ్లపై నీరు నిల్వకాకుండా, చెరువు నీటితో నిండుతోందని వివరించారు.
వినాయక చవితి సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ఏర్పాట్లకు తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుండి గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కాప్రా ఉప ఇంజనీర్ బాలకృష్ణ, సహాయ ఇంజనీర్ సూరజ్, కుషాయిగూడ పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ నాయక్, కాప్రా విభాగ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.పవన్ కుమార్, నరేందర్ గౌడ్, వినోద్ కుమార్, జి.సత్యనారాయణ, టి.శ్రీహరి, సంతోష్‌చారి, ఆకుల సంతోష్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కియేలో భారీ భూకంపం



తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో ఆదివారం సాయంత్రం 6.1 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దీనివల్ల 200 కి.మీ. దూరంలోని ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించింది. ఈ భూకంప తీవ్రతతో ఇస్తాంబుల్, బలికెసిర్, తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రకంపనలు వచ్చాయి. పలు సిటీల్లో భవనాలు కుప్పకూలాయి. ప్రజలు ప్రాణభయంతో వీధుల్లోకి పరుగులు తీశారు. భూకంప కేంద్రం బలికెసిర్ సిటీకి 51 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో ఏర్పడినట్టు అధికారులు ప్రకటించారు. సిందిర్గి పట్టణంలో దాదాపు 16 భవనాలు కూలిపోయినట్లు స్థానిక మీడియా పేర్కొంది. శిథిలాల కింద చిక్కుకొని ఓ యువతి మృతిచెందిందని అధికారులు తెలిపారు. భూకంపం ధాటికి 29 మందికి తీవ్రగాయాలయ్యాయి. శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ సిబ్బంది కృషి చేస్తున్నారు. అయితే, ఇప్పటివరకూ ప్రాణనష్టం జరిగినట్టుగా ఎలాంటి సమాచారం అందలేదని, ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తుర్కియే ప్రభుత్వం వెల్లడిరచింది.

# గాజా ఆక్రమణ వద్దంటూ నిరసనల హోరు




ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు గాజాను స్వాధీనం చేసుకుంటామని ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు వేలాది మంది ప్రజలు టెల్ అవీవ్ వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. నగర ప్రదాన రహదారైన అయలోన్ హైవేను ద్రిగ్బందించారు. దేశ జెండాలను ప్రదర్శిస్తు, రోడ్డుపై మంటలు రాజేసి '' చాలు యుద్ధాన్ని ఆపండి, బందీలను విడిపించండి '' అని నినదించారు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెరుసలెం, హైఫా, బీట్‌షీన్, నహారియా, కిర్యత్ గాట్, రాన్నా, గోమె జంక్షన్, నెవె ఇలాన్, కార్మియల్, మరికొన్ని ప్రాంతాలకు నిరసనలు విస్తరించాయి. హాస్టేజ్ స్క్వేర్ ప్రాంతంలో జరిగిన నిరసనలో హమాస్ చెరలో ఉన్న బందీల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రకటనతో వారి ప్రాణాలకు హాని కలుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం తక్షణమే ఆపి హమాస్‌తో ఒప్పందం చేసుకుని బందీలను విడిపించాలని వారు కోరారు.. ఇజ్రాయిల్ మీడియా కథనాల ప్రకారం టెల్ అవీవ్ నిరసనల్లో సుమారు లక్ష మంది పాల్గొన్నారు. గాజాపై దాడులు ప్రారంభమైన తరువాత ఇదే పెద్ద ఆందోళన. అంతర్జాతీయంగా అనేక దేశాలు పాలస్తీనాకు మద్దతుగా నిలిచాయి. ఇటీవలే యూకె. ఫ్రాన్స్, కెనడాలు పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని ప్రకటించాయి. గాజా ఆక్రమణకు వ్యతిరేకంగా భాదిత, సైనికుల కుటుంబాలు, అక్టోబర్ కౌన్సిల్ సభ్యులు ఆగష్టు 17న సమ్మెకు పిలుపునిచ్చారు. టెల్ అవీవ్‌లోని కిర్యా సైనిక స్థావరం వద్ద జరిగిన పత్రికా సమావేశంలో వారు సమ్మెను ప్రకటించారు.. గాజా స్వాదీన ప్రకటన బందీలను మరింత ప్రమాదంలో పడేస్తుందని, అనేకమంది సైనికులు ప్రాణాలు కోల్పోతారని, గాజాలో మానవతా సంక్షోభం మరింత పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆగష్టు 17 ఆదివారం నాడు సమ్మెలో అందరూ పాల్గోవాలని, ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, కార్మికులు, ఇతర శ్రామికులు పనిని బహిష్కరించాలని వారు కోరారు. ఈ సమ్మెకు వామ పక్ష, ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలిపాయి.

# మరింత దిగజారిన పాలస్తీనియన్ల పరిస్థితి



గాజా స్ట్రిప్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకోవాలనే ఇజ్రాయిల్ ప్రణాళికపై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ఇప్పటికే దారుణంగా ఉన్న పాలస్తీనియన్ల పరిస్థితిని మరింత దిగజారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేశారు. ''గాజా నగరాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలనే ఇజ్రాయిల్ ప్రభుత్వం నిర్ణయం నన్ను తీవ్రంగా ఆందోళనకు గురిచేసింది. ఈ నిర్ణయం ప్రమాదకరమైన తీవ్రతను సూచిస్తుంది. లక్షలాది మంది పాలస్తీనియన్లు ఇప్పటికే అనుభవిస్తున్న విపత్కర పరిణామాలను మరింత తీవ్రతరం చేస్తుంది. హమాస్ వద్ద ఉన్న మిగిలిన బందీలతో సహా మరింత మంది ప్రాణాలకు ముప్పు కలిగిస్తుంది' అని గుటెర్రెస్ ఈ ప్రకటనలో తెలిపారు. అలాగే, ఈ నిర్ణయం వలన మరిన్ని బలవంతపు వలసలు, హత్యలు, భారీ విధ్వంసాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు. 'శాశ్వత కాల్పుల విరమణ, గాజాలోకి అడ్డంకులు లేని ప్రవేశాలు, బందీలందర్నీ తక్షణమే బేషరతుగా విడుదల చేయాలి' అని తన డిమాండ్‌ను గుటెర్రెస్ మరోసారి పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి ఉండాలని ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని కోరారు. 'గాజాలో స్థిరనివాసితులను ఖాళీ చేయించడంతో పాటు తన అన్ని కార్యకలాపాలు ఇజ్రాయిల్ నిలిపివేయాలి. అక్రమిత పాలస్తీనా భూభాగం నుంచి ఇజ్రాయిల్ వెనక్కి రావాలి' అని గతేడాది జులై 19న అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన సలహా అభిప్రాయాన్ని గుటెర్రెస్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'చట్టవిరుద్ధమైన ఇజ్రాయిల్ ఆక్రమణలకు ముగింపు పలకకుండా, ఆచరణీయమైన రెండు దేశాల పరిష్కారాన్ని సాధించకుండా ఈ వివాదానికి సిర్థ ఉండదు. పాలస్తీనాలో గాజా అంతర్భాగంగా ఉంది. అలాగే ఉండాలి' అని గుటెర్రెస్ స్పష్టం చేశారు. కాగా, గాజాను స్వాధీనం చేసుకోవాలనే ఇజ్రాయిల్ నిర్ణయంపై ఐరాస భద్రతా మండలి అత్యవసర సమావేశం శనివారం కాకుండా ఆదివారం జరగనుంది.

# విదేశీ అక్రమ వలసదారుల తొలగింపుపై ఈసీ వాదన అర్ధరహితం




న్యూఢిల్లీ : బీహార్‌తో ప్రారంభించి దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను చేపట్టబోతున్నట్లు ఎన్నికల సంఘం జూన్ 24న ఒక ప్రకటన చేసింది. అందుకు అనేక కారణాలు చూపింది. విదేశీ అక్రమ వలసదారుల పేర్లు ఓటర్ల జాబితాలలో ఉండడం వాటిలో ఒక కారణం. ఈ వాదనలో ఏ మాత్రం పస లేదని కొన్ని పరిణామాలు రుజువు చేస్తున్నాయి. 2024లో పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీకి ఎన్నికల సంఘం చెప్పిన విషయాన్ని ఇక్కడ ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. భారత పౌరులు కాని వారు ఓటర్లుగా నమోదు కాకుండా అడ్డుకోవడానికి ప్రస్తుతం అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనలు సరిపోతాయని ఆ సందర్భంలో ఎన్నికల కమిషన్ తెలియజేసింది. సిబ్బంది, ప్రజా సమస్యలు, చట్టం న్యాయంపై ఏర్పడిన పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ 2023 ఆగస్ట్ 4న తన నివేదికలో ఓ సిఫార్సు చేసింది. భారత పౌరులు కానివారు తమ ఆధార్‌ను ఓటర్ ఐడితో అనుసంధానం చేయకుండా చూడడానికి ఎన్నికల కమిషన్ ఒక చట్టబద్ధమైన యంత్రాంగంతో ముందుకు రావాలని సూచించింది. 2021లో ఎన్నికల చట్టాలకు సవరణలు జరిగిన తర్వాత ఎన్నికల కమిషన్ ఓటర్ల ఆధార్ నెంబర్లను సేకరించడం మొదలు పెట్టింది. 2022లో ఆ ఆధార్ నెంబర్లను ఓటర్ల ఫొటో గుర్తింపు కార్డులతో (ఎపిక్) అనుసంధానం చేసేందుకు ఈ ప్రక్రియ చేపట్టింది. అది తమ ఆధార్ నెంబర్లను ఇవ్వాలా వద్దా అనే దానిపై ఓటర్లదే తుది నిర్ణయం. అంటే అది స్వచ్ఛందమే. భారత పౌరులు కాని వారి ఎపిక్‌ను ఆధార్‌తో అనుసంధానం చేయడంపై 2023 నివేదికలో పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఆధార్ కార్డులు కలిగి ఉన్నప్పటికీ దేశ పౌరులు కాని వారిని ఓటర్ల జాబితాలో చేర్చకుండా ఉండడానికి కేంద్ర ఎన్నికల సంఘం చట్టబద్ధమైన నిబంధనను కానీ లేదా ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని కానీ రూపొందించాలని సూచించింది. తన నివేదికపై న్యాయ మంత్రిత్వ శాఖ, కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలను వివరిస్తూ బిజెపి ఎంపీ బ్రిజ్ లాల్ నేతృత్వంలోని స్టాండిరగ్ కమిటీ శుక్రవారం నాడు పార్లమెంటుకు నివేదిక అందజేసింది. ఆధార్ కార్డు ఉన్నప్పటికీ దేశ పౌరుడు కాని వ్యక్తిని ఓటరుగా నమోదు చేసేందుకు అనుమతించబోమని ఎన్నికల కమిషన్ గత ఏడాది జనవరి 17న కమిటీకి పంపిన సమాధానంలో స్పష్టం చేసింది. ఇసి సమాధానంపై సంతృప్తి వ్యక్తం చేసిన కమిటీ ఆ తర్వాత ఎలాంటి సిఫార్సులు చేయలేదు. మరి అలాంటప్పుడు దేశ పౌరులు కాని వారిని ఓటర్ల జాబితాల నుంచి తొలగించేందుకు సర్‌ను చేపట్టామని ఇసి చేస్తున్న వాదన అర్ధరహితమని స్పష్టమవుతోంది. ఎన్నికలలో పోటీ చేసేందుకు కావాల్సిన వయసు (21 సంవత్సరాలు)ను తగ్గించాలంటూ కమిటీ చేసిన సిఫార్సును ప్రభుత్వం అంగీకరించలేదు. తప్పుడు అఫిడవిట్ దాఖలు చేసే అభ్యర్థులకు విధించే శిక్షను పెంచాలన్న సూచనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

## కాంగ్రెస్ పాలనతో తెలంగాణలో తీవ్ర ఆర్థిక సంక్షోభం

- కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది
- రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా, అప్పులతో ఏం చేస్తున్నారో ప్రభుత్వం బయటపెట్టాలి. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కానీ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించింది అని కేటీఆర్ మండిపడ్డారు. కాగ్ ఇచ్చిన తాజా నివేదికలోని అంశాలను ప్రస్తావన, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైంది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకున్నారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయ్యింది. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా కట్టలేదు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారు.. అని కేటీఆర్ని లదీశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

## నా మంత్రి పదవిని రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారు


- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా.. రేవంత్ రెడ్డిపై విరుచకపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు. తనకు మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవిపై హైకమాండ్ మాట ఇచ్చిన విషయం సహా.. కొందరు అడ్డుకుంటున్నారనే వాస్తవాలను భట్టి బయటపెట్టారని చెప్పారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదన్నారు. ప్రజలుకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానట్లు స్పష్టం చేశారు.

## ఇజ్రాయిల్ మారణహోమంపై చర్య తీసుకోండి




అంతర్జాతీయ సమాజం తన బాధ్యతను నిర్వర్తించి గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై చర్య తీసుకోవాలని పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సేన్ అహాబెకియాన్ షాహిన్ కోరారు. ఐరాస భద్రతా మండలి అత్యవసర సమావేశానికి ముందు ఆమె అల్ జజీరా ఛానల్‌తో మాట్లాడారు. గాజా నగరంపై పట్టు బిగించేందుకు హమాస్‌తో యుద్ధాన్ని మరింత ముమ్మరం చేయాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై చర్చించేందుకు ఐరాస భద్రతా మండలి సమావేశమవుతోంది. ఈ నేపథ్యంలో.. అంతర్జాతీయ చట్టాన్ని, అంతర్జాతీయ మానవతా చట్టాన్ని అనుసరించి ఇజ్రాయిల్‌పై చర్యలు తీసుకోవాలని షాహిన్ భద్రతా మండలికి విజ్ఞప్తి చేశారు. గాజా సిటీని హస్తగతం చేసుకోవాలన్న ఇజ్రాయిల్ ప్రణాళికపై పలు ప్రపంచ దేశాల నేతలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరుస్తున్న సంగతి తెలిసిందే. అమెరికా ఇప్పటికే ఇజ్రాయిల్‌కు దౌత్యపరమైన, సైనిక సహకారాన్ని అందిస్తోందని షాహిన్ గుర్తు చేశారు. సమస్యకు పరిష్కారం కనుగొనాలని అమెరికా చెబుతోందని, అయితే ఏ చర్య తీసుకున్నప్పటికీ పాలస్తీనా హక్కులను విధిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. పాలస్తీనా హక్కులను గౌరవించని పక్షంలో ఇజ్రాయిల్‌పాలస్తీనాలో కానీ, మధ్యప్రాచ్యంలో కానీ, ఆ మాటకొస్తే ప్రపంచంలో కానీ శాంతి నెలకొనబోదని చెప్పారు. గాజా భవిష్యత్ పాలనపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ చేసిన వ్యాఖ్యలపై షాహిన్ మండిపడ్డారు. తమను ఎవరు పరిపాలించాలో నిర్ణయించుకోవాల్సింది పాలస్తీనియన్లేనని తేల్చి చెప్పారు. గాజాలో ఇప్పుడు ఉన్న చట్టబద్ధమైన, రాజకీయ సంస్థ పీఎల్‌ఓ మాత్రమేనని తెలిపారు. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయిల్ సైనికులు, సెటిలర్ల దాడులపై చర్యలు చేపట్టడంలో అంతర్జాతీయ సమాజం విఫలమైందని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయని, అంతర్జాతీయ సమాజం తన బాధ్యతను నెరవేర్చాల్సిన సమయం ఆసన్నమైందని షాహిన్ అన్నారు.



# 'ఎస్ఐఆర్' మోసమా? డిప్యూటీ సిఎం మోసం చేశారా?

**పాట్నా :** 'ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ మొత్తం మోసపూరితంగా చేసిందా? లేక బీహార్ డిప్యూటీ సిఎం విజయ్ కుమార్ సిన్హా మోసం చేశారా?' అని బీహార్ ప్రతిపక్ష నేత, ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. పాట్నాలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిగా మోసపూరితంగా ఉందని అన్నారు. బిజెపికి సహాయపడే సాధనంగా ఇసిఐ మారకూడదని చెప్పారు. విజయ్ కుమార్ సిన్హాకు పాట్నాలోని బంకిపూర్ అసెంబ్లీ స్థానంలోనూ, లఖిసరాయ్ అసెంబ్లీ స్థానంలోనూ వేర్వేరు వయసులతో ఓటరుగా నమోదై ఉన్నారని తెలిపారు. ఒక నియోజకవర్గంలో వయసు 57 అని, మరో నియోజకవర్గంలో 60 అని నమోదైందని చెప్పారు. 'కొత్త ఓటర్ల జాబితా అన్ని పార్టీల జిల్లా అధ్యక్షులకు ఇచ్చారు. ఈ జాబితాలలో రెండు చోట్ల నమోదై ఉంది. ఇప్పుడు ఎవరు మోసం చేస్తున్నారు? ప్రజలు దీనిని తెలుసుకోవాలి' అని అన్నారు. 'వేర్వేరు దశల్లో జరిగిన రెండు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల్లోనూ ఓటు వేసేందుకు సిన్హా రెండుచోట్ల ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేశారా? ఆయన వ్యక్తిగతంగా సంతకం చేయకపోతే, నకిలీ సంతకాల ఆధారంగా రెండు వేర్వేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల కమిషన్ రెండు వేర్వేరు ఓట్లను సృష్టించిందా?' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇసిఐ వెబ్‌సైట్‌లోని రెండు ఎపిక్ నెంబర్లను మీడియాకు చూపించారు. సిన్హా నుంచి బూత్ లెవెల్ అధికారులు రెండు ప్రదేశాల్లోనూ సంతకాలు తీసుకుని నమోదు చేసి ఉండవచ్చునని తేజస్వి చెప్పారు. ఎన్నికల కమిషన్, పాట్నా, లఖిసరాయ్ జిల్లా యంత్రాంగాలు ఈ అంశంపై ఏమి చేస్తాయని ప్రశ్నించారు. తనకు ఆగమేఘాలపై నోటీసు జారీ చేసిన ఎన్నికల యంత్రాంగం ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తుందని నిలదీశారు. బిజెపికి అనుకూలంగా ఇసిఐ వ్యవహరిస్తోందని విమర్శించారు. విజయ్ కుమార్ సిన్హా దోషి అయితే రాజీనామా చేయాలని, ఇసిఐ దోషి అయితే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా పురుషుల కంటే అత్యధికంగా మహిళల ఓట్లను తొలగించారని తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# తగ్గిన బంగారం ధరలు..

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి..గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పది(గ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పది గ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది.. ఈ క్రమంలోనే.. బంగారం ధరలు తాజాగా తగ్గాయి.. ఆగస్టు 11 సోమవారం ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం ధర పది గ్రాములపై రూ.760 మేర ధర తగ్గింది.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.760 మేర ధర తగ్గి.. రూ.1,02,280 గా ఉంది..22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.700 మేర ధర తగ్గి.. రూ.93,750 కి చేరుకుంది. వెండి కిలో ధర రూ.1,17000 లుగా ఉంది. సిల్వర్ ధర స్థిరంగా కొనసాగుతోంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,02,280 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,750 ఉంది. కిలో వెండి ధర రూ.1,27,000 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,27,000 లుగా ఉంది.ఢల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,430, 22 క్యారెట్ల ధర రూ.93,900 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,17,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 ఉంది. వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,280 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,750 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,27,000 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.

# కొత్త రూల్స్ తీసుకొచ్చిన ఆర్‌బీఐ..

**ఇకపై ఆ డబ్బులు పొందడం ఈజీ!**




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరణించిన కస్టమర్ల బ్యాంకు ఖాతాలు, లాకర్లపై క్లెయిమ్‌లను సులభతరం చేసే కొత్త నియమాలను ప్రతిపాదించింది. నామినీలు లేదా చట్టపరమైన వారసులు క్లెయిమ్‌ల ను సులభం గా దాఖలు చేయడానికి ప్రామాణిక ఫారమ్‌లు అందుబాటులో ఉంటాయి. మరణించిన కస్టమర్ల బ్యాంకు ఖాతాలు, లాకర్లపై క్లెయిమ్‌లను సులభంగా, వేగంగా పరిష్కరించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నియమాలను ప్రతిపాదించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ తాజాగా ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఆగస్టు 27 నాటికి దీనిపై ప్రజల అభిప్రాయాన్ని ఆహ్వానించింది. ఈ ప్రతిపాదన ప్రకారం.. బ్యాంకులు నామినీలు లేదా చట్టపరమైన వారసుల నుండి క్లెయిమ్‌లు, సంబంధిత పత్రాలను స్వీకరించడానికి ప్రామాణిక ఫారమ్‌లను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ఫారమ్‌లు అన్ని బ్యాంకు శాఖలలో, వారి వెబ్‌సైట్‌లలో అవసరమైన పత్రాల జాబితా, క్లెయిమ్ పరిష్కారం కోసం దశలవారీ విధానంతో పాటు అందుబాటులో ఉంటాయి. డిపాజిట్ ఖాతా లేదా లాకర్‌లో నామినీ పేరు ఉంటే, వారు క్లెయిమ్ ఫారమ్, మరణించిన కస్టమర్ మరణ ధృవీకరణ పత్రం, వారి స్వంత గుర్తింపు, చిరునామా రుజువును సమర్పించాల్సి ఉంటుందని సర్క్యులర్ పేర్కొంది. నామినేషన్ వేయని సందర్భాల్లో చట్టపరమైన వారసులకు అసౌకర్యం కలగకుండా ఉండటానికి బ్యాంకులు సరళీకృత విధానాన్ని అనుసరించాలి. బ్యాంకులు కనీసం రూ.15 లక్షల క్లెయిమ్ పరిమితిని నిర్ణయించాలి. ఈ పరిమితి వరకు ఉన్న క్లెయిమ్‌లకు ఇండెమ్నిటీ బాండ్, ఇతర చట్టపరమైన వారసుల నుండి నోఅబ్జెక్షన్ లెటర్ వంటి పత్రాలు అవసరం. అధిక క్లెయిమ్ మొత్తాల కోసం, వారసత్వ ధృవీకరణ పత్రం లేదా చట్టపరమైన వారసుడి ధృవీకరణ పత్రం వంటి అదనపు చట్టపరమైన పత్రాలు అవసరం. ఆర్‌బీఐ కూడా పరిష్కారం కోసం స్పష్టమైన కాలక్రమాన్ని నిర్దేశించింది. బ్యాంకులు అవసరమైన అన్ని పత్రాలను స్వీకరించిన 15 క్యాలెండర్ రోజులలోపు ప్రక్రియను పూర్తి చేయాలి. లాకర్లు లేదా వస్తువులను సురక్షితంగా ఉంచినట్లయితే, బ్యాంకులు 15 రోజులలోపు వస్తువుల జాబితాను తీసుకోవడానికి తేదీని నిర్ణయించడానికి ఒక కమ్యూనికేషన్‌ను కూడా జారీ చేయాలి. బ్యాంకులు తమ సొంత తప్పు కారణంగా గడువుకు మించి డిపాజిట్ సంబంధిత క్లెయిమ్‌లను పరిష్కరించడంలో ఆలస్యం చేస్తే, ఆ ఆలస్య కాలానికి వారు వడ్డీ రూపంలో పరిహారం చెల్లించాల్సి ఉంటుంది ప్రస్తుత బ్యాంక్ రేటు కంటే తక్కువ కాకుండా సంవత్సరానికి 4 శాతం అదనంగా లాకర్లు లేదా సేఫ్ కస్టడీలో ఉన్న వస్తువుల విషయంలో ఆలస్యమైన ప్రతి రోజుకు పరిహారం రూ.5,000 చెల్లించాలి.

## చిన్న పరిశ్రమలకు శరాఘాతం



భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ)లకు శరఘాతంగా మారాయి. యూఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్‌ఎంఈ ఎగుమతి దారులు తీవ్ర ఆందోళనకు గురవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) పేర్కొంది. ''ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురు దెబ్బ. యూఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 3035 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది' అని ఎఫ్ఐఈఓ డైరెక్టర్ జనరల్ అజరు సహారు తెలిపారు. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. ''ఎంఎస్‌ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ అధిక సుంకాలతో దేశీయ ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్‌లను వెతుక్కోవాల్సి ఉంటుంది.'' అని అజరు సహారు పేర్కొన్నారు. యూఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్‌ఎంఈలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.




## ఈ వారం 4 కొత్త ఐపీఓలు

ఈ వారం మార్కెట్‌లోకి నాలుగు కొత్త తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లు రానున్నాయి. ప్రధాన విభాగంలో పటేల్ రిటెయిల్, శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్, రీగల్ రీసోర్సెస్, బ్లూస్టోన్ జువెలరీ అండ్ లైఫ్‌స్టైల్ కంపెనీలు నిధులు సమీకరించనున్నాయి.గత వారం ప్రారంభమైన జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, ఆల్ టైమ్ ప్లాస్టిక్స్ ఐపీఓలు నేడు ముగియనున్నాయి. ఇక గత వారం ఐపీఓలు ముగించుకున్న నాలెడ్జ్ రియాల్టీ ట్రస్ట్, హైవే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌లు ఎక్స్ఛేంజీల్లో అరంగేట్రం చేయనున్నాయి.సూపర్‌మార్కెట్ స్టోర్లు నిర్వహించే పటేల్ రిటెయిల్ ఐపీఓ ఆగస్టు 19న ప్రారంభమై 21న ముగియనుంది. ఇష్యూలో భాగంగా 85.18 లక్షల తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్‌లో 10.02 లక్షల షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. ఈ ఐపీఓ పరిమాణం రూ.250- 300 కోట్లుగా ఉండొచ్చని మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి.
షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సొల్యూషన్స్ అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓ 19న ప్రారంభమై 21న ముగుస్తుంది. పూర్తిగా తాజా షేర్ల ఇష్యూ అయిన ఈ ఐపీఓలో కంపెనీ 1.63 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది.బ్లూస్టోన్ జువెలరీ అండ్ లైఫ్‌స్టైల్ ఐపీఓ 11న ప్రారంభమై 13న ముగుస్తుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.492-517 నిర్ణయించారు. కంపెనీ ఐపీఓ ద్వారా రూ.1540.65 కోట్లు సమీకరించనుంది. రిటెయిల్ మదుపర్లు కనీసం 29 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ః రీగల్ రీసోర్సెస్ ఐపీఓ 12న ప్రారంభమై 14న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.96-102 నిర్ణయించారు. రిటెయిల్ మదుపర్లు కనీసం 144 షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి. కంపెనీ ఐపీఓ ద్వారా రూ.306 కోట్లు సమీకరించనుంది. ఐపీఓకు రావడానికి ముందు నిధులు సమీకరించనున్నట్లు భారత్‌పే సీఈఓ నళిన్ నేగి పేర్కొన్నారు. అయితే మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పడే ఐపీఓకు వస్తామని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఐపీఓ ఉండకపోవచ్చని స్పష్టం చేశారు. ఉద్యోగుల స్టాక్ ఓనర్‌షిప్ ప్రణాళికను మినహాయించిన తర్వాత నిర్వహణ లాభాన్ని కంపెనీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# రీఎంట్రీ మూవీ ఇదేనా?

కొన్నేళ్ల పాటు తెలుగులో తిరుగులేని హవా సాగించింది బాలీవుడ్ భామ పూజా హెగ్డే. తెలుగులో తన తొలి మూడు చిత్రాలు ముకుంద, ఒక లైలా కోసం, దువ్వాడ జగన్నాథం ఆశించిన ఫలితాలు అందించకపోయినా.. ఆమె కెరీర్‌కు ఢోకా లేకపోయింది. 'దువ్వాడ జగన్నాథం' సినిమాలో సూపర్ సెక్సీగా కనిపించి కుర్రాళ్ల గుండెలకు గాయాలు చేసిన పూజాకు అవకాశాలు వరుస కట్టాయి. మహేష్ బాబు, ఎన్టీఆర్, ప్రభాస్ లాంటి టాప్ స్టార్లతో సినిమాలు చేసిందామె. కానీ ఒక దశలో వరుస ఫ్లాపులు రావడంతో పూజా కెరీర్ డౌన్ అయిపోయింది. కొన్నేళ్ల నుంచి తెలుగులో సినిమానే చేయలేదు పూజా. ఆ సమయంలో హిందీ, తమిళంలో మాత్రం బాగానే అవకాశాలు దక్కించుకుంది. తెలుగు రీఎంట్రీ గురించి వార్తలు వస్తున్నాయి కానీ.. అవేవీ నిజం కాలేదు. ఐతే ఈ మధ్య 'రెట్రో' ప్రమోషన్ల కోసం హైదరాబాద్ వచ్చిన పూజా.. తన రీఎంట్రీ తెలుగు మూవీ దాదాపు ఓకే అయినట్లు చెప్పింది. ఆ కబురు కోసమే తన ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు పూజా చేయబోయే తర్వాత తెలుగు సినిమా గురించి సమాచారం బయటికి వచ్చింది. ఆమె నితిన్ సరసన నటించబోతున్నట్లు తెలుస్తోంది. వరుస ఫ్లాపులతో సతమతం అవుతున్న నితిన్.. త్వరలోనే విక్రమ్ కుమార్ దర్శకత్వంలో సినిమాను మొదలుపెట్టబోతున్నాడు. వీరి కలయికలో వచ్చిన 'ఇష్క్' ఎంత పెద్ద హిట్టయిందో తెలిసిందే. మళ్లీ సుదీర్ఘ విరామం తర్వాత వీళ్లిద్దరూ కలిసి సినిమా చేయబోతున్నారు.





# ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్

గగన్ బాబు, కశికా కపూర్ హీరో, హీరోయిన్స్‌గా సత్యం రాజేష్, సాయి రోనఖ్ కీలక పాత్రలలో ఓ సినిమా రూపొందనుంది. ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోయే ఈ చిత్రాన్ని ఎకె. జంపన్న దర్శకత్వంలో గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం1గా తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. ఈ కొత్త చిత్రం ఆదివారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది.ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత సాహు గారపాటి క్లాప్ కొట్టగా, వివేక్ కూచిభట్ల కెమెరా స్విచాన్ చేశారు. దర్శకుడు ఎకె జంపన్నకి నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు స్క్రిప్ట్ అందచేశారు. ఫస్ట్ షాట్‌కు వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.డైరెక్టర్ జంపన్న మాట్లాడుతూ,'నిర్మాత కోటేశ్వరరావుతో ఈ కథ చెప్పినప్పుడు ఈ సినిమా ఖచ్చితంగా తానే చేయాలని గోల్డెన్ ప్రొడక్షన్ బ్యానర్ పెట్టి నిర్మిస్తున్నారు. ఇదొక ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్. చాలా లేయర్స్ ఉంటాయి. అందరూ మాట్లాడుకునే విధంగా ఉంటుంది. త్వరలోనే షూటింగ్ మొదలు పెడతాం' అని అన్నారు. 'మా గోల్డెన్ ప్రొడక్షన్స్‌లో వస్తున్న ఫస్ట్ ఫిల్మ్ ఇది. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. అలాగే ప్రముఖ నటీనటులందరూ కథ నచ్చి ఇందులో నటించేందుకు అంగీకరించారు. అద్భుతమైన స్టోరీ ఇది. దేశం అంతా మాట్లాడుకునే విధంగా ఉంటుంది' అని నిర్మాత తోట లక్ష్మీ కోటేశ్వరరావు చెప్పారు. హీరో గగన్ మాట్లాడుతూ,'డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. అద్భుతమైన ఎమోషన్స్, వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్ చేస్తున్నాను. ఈ సినిమా కంప్లీట్‌గా మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. క్లైమాక్స్ అత్యద్భుతంగా ఉంటుంది. ఇది ప్యూర్ ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్' అని తెలిపారు. 'ఇందులో నటించే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఇలాంటి మాస్టర్ పీస్‌లో భాగంగా చాలా ఆనందంగా ఉంది' అని హీరోయిన్ కశికా కపూర్ చెప్పారు.

## 'మరొక్కసారి'.. ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ

నరేష్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ 'మరొక్కసారి'. సి.కె.ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై బి.చంద్రకాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం నితిన్ లింగుట్ల. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.ఈ మూవీకి భరత్ మాంచి రాజు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో మొత్తం ఆరు పాటలుం టాయి. ఈ పాటలను టాలీవుడ్ టాప్ సింగర్లు కార్తిక్, ప్రదీప్ కుమార్, దేవన్ ఏకాంబరం, జాస్సీ గిఫ్ట్ వంటి వారు పాటల్ని పాడారు. ఇప్పటికే పాటలకు సంబం ధించిన చిత్రీకరణ కూడా పూర్తయింది. అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్ మరింత అందాన్ని తీసుకు రాబోతోన్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, సిక్కిం, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో చిత్రీకరించారు.ఇంత వరకు ఏ ఇండియన్ సినిమా కూడా షూటింగ్ చేయనటువంటి గురుడోంగ్మార్ లేక్ వంటి ప్రదేశంలో ఈ ఈ సినిమా చిత్రీకరణ జరుపుకోవడం విశేషం.5,430 మీ. ఎత్తులో ఉండే గురుడోంగ్మార్ లేక్‌లో షూటింగ్ చేసిన మొట్టమొదటి ఇండియన్ మూవీగా ఈ చిత్రం నిలిచింది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఓ ఆహ్లాదకరమైన ప్రేమ కథను చూడబోతోన్నామని అర్థం అవుతోంది. త్వరలోనే చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు అని చిత్రయూనిట్ తెలిపింది. బ్రహ్మాజీ, సుదర్శన్, వెంకట్, వెంకట్ కాకమాను, దివ్యవాణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరామెన్: రోహిత్ బచు, ఎడిటర్: చోటా కే ప్రసాద్.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in